# దేవుని కథ

## ఒక పరిపూర్ణమైన ఆరంభం:

- దేవుడు ఈ లోకాన్ని, మొదటి మానవుల్నిసృష్టించాడు. వారు ఆదాము మరియు హవ్వ .
- ఆయనఏదెను వనం అనే పరిపూర్ణమైన ప్రదేశములో వారిని ఉంచాడు. ఆ తోటలో ఒక చెట్టు తప్ప ఏ చెట్టు ఫలమైనా వారు తినవచ్చు అని వారికి దేవుడు స్వాతంత్రం ఇచ్చాడు. దేవుడు వారిని ఒక ప్రత్యేకమైన చెట్టు నుండి తినవద్దు అని ఆజ్ఞాపించారు. ఆ చెట్టు ఫలము తింటే చనిపోతావు అని దేవుడు హెచ్చరించారు.
- అప్పుడు అంతా పరిపూర్ణంగా ఉంది. మరణం లేదు, అవమానం లేదు, ఆదాము మరియు హవ్వ దేవుని దగ్గరగా ఉన్నారు మరియు నిత్య జీవితము కలిగి ఉన్నారు.

## పాపం మరియు సిగ్గు లోకంలోకి ప్రవేశించాయి:

- సాతాను హవ్వను శోధనలో పడేసాడు. ఆమె మరియు ఆదాము నిషేధించబడిన ఫలము తిన్నారు.
- వెంటనే వారు బయపడి సిగ్గుపడ్డారు ఎందుకంటే వారు దిగంబరులుగా ఉన్నారని అప్పుడే గుర్తించారు, కాబట్టి వారు ఆకులతో వారిని కప్పుకొని దేవుడికి కనిపించకుండా దాక్కున్నారు.
- దేవుడు వారి అవిధేయతను బట్టి వారిని శిక్షించాడు. వారిని ఆ తోట నుండి బయటకు పంపేశారు. వారు నిత్య జీవితమును కోల్పోయారు.
- *ఆశక్తికరమైన విషయం:* ఆదాము, హవ్వ చేసింది చిన్న పాపమే అయినా దానికి ప్రతిఫలం చాలా పెద్ద తీర్పు: మరణం మరియు దేవునితో సంబంధం కోల్పోవడం.

## సిగ్గు కొరకు కొత్త బట్టలు, పాపము కొరకు ఒక రక్షకుడు వస్తాడనే వాగ్దానం:

- దేవుడు వారిని ఇంకా ప్రేమిస్తున్నాడు అందుకే ఒక అద్భుత కార్యాన్ని చేసారు. ఆకులతో చేసిన బట్టలు కాకుండా వారికి జంతువు చర్మంతో చేసిన బట్టలు ఇచ్చారు.
- ఆదాము మరియు హవ్వల పాపము పరిహారం కొరకు, సిగ్గు కప్పుకోవడానికి ఒక జంతువు బలి అవ్వాల్సివచ్చింది.
- ఈ మొట్టమొదటి బలి దేవుడు సమకూర్చాడు. తరువాత కాలంలో చాలామంది ప్రవక్తలు కూడా బలులు అర్పించారు. నోవాహు, అబ్రాహాము (ఇబ్రహీం), మోషే (మూసా), దావీదు (దావూద్) మొదలగువారు.
- మనందరికోసం ఒక ప్రత్యేకమైన బలిని పంపించబోతున్నాని దేవుడు వాగ్దానం చేశారు.
- అతడు పాపమును జయించి మనందరినీ మరల దేవుని దగ్గరకు చేరుస్తాడని, ఈ రాబోయే మెస్సయా గురించి చాలా ప్రవచనాలు కూడా వివరించాయి.

## యేసే మెస్సయా (ఇసా మసిహ)

- మరియ (మెరియం) అనే కన్యకు యేసు జన్మించారు. ఆయనను "మెస్సయా", "దేవుని వాక్యము" అని పిలిచేవారు.
- ఆయన ప్రజలను ఎంతో ప్రేమించారు, ఎప్పుడు పాపము చేయలేదు, ఎవరిని చంపలేదు, ఆయనకంటూ ఆస్తులు కూడబెట్టుకోలేదు.
- ఆయన ఎన్నో గొప్ప అద్భుతకార్యాలు చేశారు, ఎంతోమంది రోగులను బాగుచేసారు, దయ్యాలను వెళ్లగొట్టారు, చనిపోయిన వారిని తిరిగి లేపారు.
- చెడు మార్గములు విడిచిపెట్టి దేవుని దృష్టిలో మేలైన మార్గములో నడవాలని, దేవుడు మనం ఎలా జీవించాలని కోరుకుంటున్నారో ఆ విషయాలు యేసు నేర్పించారు.
- *ఆశక్తికరమైన విషయం:* ఆయన యుక్తవయసులో ఉండగానే "నేను మరణించి తిరిగి లేస్తాను" అని ప్రవచించారు.
- యోహాను(యాహ్యా) ప్రవక్త కూడా యేసుని చూచి "ఇదిగో, దేవుని గొఱ్ఱెపిల్ల" అన్నారు. (ఎంత అద్భుతం కదా! గొఱ్ఱెపిల్ల బలికి ఉపయోగించబడుతుంది. యేసే ఆ బలియైన గొఱ్ఱెపిల్ల)

## మనకొరకు బలియర్పణ:

- యేసు పరిపూర్ణవంతుడు. అయితే కొంతమందికి ఆయన చెప్పినవి, చేసినవి నచ్చలేదు. ఆయన శత్రువులు బంధించి శిలువపై చంపేశారు. ఆయన వారిని ఆపలేదు. మీ కొరకు, నా కొరకు దేవుని బలిగా మరణించారు.
- అయితే యేసు ఇంతకుముందు వాగ్దానం చేసినట్లే మూడు రోజుల తరువాత దేవుడు ఆయనను తిరిగి లేపారు.
- మన అవిధేయతకు యేసు శిలువపై శిక్ష అనుభవించారని, దేవుడు తిరిగి యేసు లేపారని మనం విశ్వసించాలి. ఇదే మన పాప క్షమాపణకు ఉన్న ఏకైక మార్గం.
- మనం ఇలా చేసినప్పుడు దేవుడు మనకు నిత్యా జీవమును అనుగ్రహిస్తారు. మనము చనిపోయిన తరువాత ఆయన రాజ్యములో ప్రవేశించి ఆయనతో పాటే ఉండే అవకాశాన్ని కల్పిస్తారు.

## దేవుని ఆత్మ:

- యేసు జీవించినట్లు మనము కూడా పరిపూర్ణమైన జీవితం జీవించాలని దేవుడు కోరుకుంటున్నారు. కానీ మనం స్వతహాగా ఆలా జీవించలేము, మరల మరల పాపములో పడిపోతాము.
- అందుకే అమనకు దేవుని సహాయము కావాలి. మనల్ని మార్చడానికి ఆయన ఆత్మను మనకు ప్రసాదించాలని దేవుడు కోరుకుంటున్నారు.
- దేవుని చిత్తమును తెలుసుకోవడానికి, మంచివారిగా మారడానికి, సాతానును అడ్డుకోవడానికి మనకు కావల్సిన శక్తిని పరిశుదాత్మ దేవుడు మనకు ఇస్తారు.
- పరిశుద్ధాత్మ వరమును కోరుకున్న ప్రతి ఒక్కరికి దేవుడు అనుగ్రహిస్తారు.

## కొన్ని ఆసక్తిగల విషయాలు:

- ఒకేఒక్క పాపము చేసినా ఆదాము, హవ్వలకు దేవుడు మరణ శిక్ష విధించారు.
- దేవుడు వారి బట్టలను ఒక బలి ద్వారా మార్చారు.
- యేసు దేవుని గొఱ్ఱెపిల్ల గా పిలువబడ్డారు.
- ఆయన మరణాన్ని యేసే ప్రవచించారు.
- ఆయన ముందుగా చెప్పినట్లే, యేసు మరణించిన మూడు రోజుల తరువాత దేవుడు తిరిగి లేపారు.
- యేసు మనకోసం దేవునిచే పంపబడిన బలియర్పణ.
- దేవుడు మనకు ఆయన ఆత్మను ఇవ్వాలనుకుంటున్నారు.

## దేవుడిని అంగీకరించడానికి ఎలా ప్రార్థన చేయాలి.

- దేవుడా, నేను మీతో మాట్లాడగలుగుతున్నందుకు మీకు వందనములు. నేను మీ చిత్త ప్రకారం జీవించలేదని నాకు అర్థమైంది. నన్ను క్షమించండి. దయచేసి నాకు క్షమాపణ దయచేయండి.
- యేసు ప్రభువా, నా కోసం మీరు చనిపోయినందుకు మీకు వందనములు. నేను మిమ్మల్ని నా రక్షకునిగా, ప్రభువుగా అంగీకరిస్తున్నాను.
- నేను నా జీవితాన్ని మార్చుకుని, మీకు ఇష్టం లేని వన్నీ వదిలిపెట్టడానికి సిద్ధంగా ఉన్నాను. మీ గురించి తెలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇకనుండి మీ చిత్త ప్రకారం జీవించాలని కోరుకుంటున్నాను.
- పరిశుద్ధాత్మ దేవా, నాకు మీరు సహాయం చేయండి. నన్ను ఆత్మీయముగా శుభ్రపరచి నన్ను మీ ఆత్మతో నింపండి.

## దేవుడు ఇస్తున్న ఈ బహుమతికి నా సమాధానం:

దేవుడు తన పని పూర్తిచేసాడు. ఇప్పుడు మీ వంతు.

దేవుడు ఇచ్చిన ఈ అవకాశాన్ని నేను అంగీకరించానా?

□ అవును □ కాదు

నిత్య జీవితము పొందుకుంటాను అని నేను ఖచ్చితముగా చెప్పగలనా?

□ అవును □ కాదు

పరిశుద్ధాత్మను నేను నిశ్చయముగా పొందుకున్నానా?

□ అవును □ కాదు

## నా నిర్ణయం :

___________ తేదీన దేవుని పిలుపుకు నేను అంగీకరించాను. నా పాప క్షమాపణ కొరకు యేసు బలి అర్పించబడ్డారని ఆయనను నా రక్షకునిగా అంగీకరిస్తున్నాను. మరియు ఇకనుండి ఆయన బోధించిన మార్గములో నడుచుకుంటాను.

దేవుడు నన్ను అంగీకరించి ఆయన పరిశుద్ధాత్మను నాకు అనుగ్రహించారు. ఇది నాకు ఎంతో గౌరవమైనది. దానికి అనుగుణంగా జీవించి ఆయన ఏమి కోరితే అది చేస్తాను.

*ఈ పత్రమునకు ఎటువంటి కాపీరైట్ లేదు. దీనిని మీ అవసరానికి తగినట్లు కాపీ చేసుకోవచ్చు మరియు వాడుకోవచ్చు (CC0). వెర్షన్ 1.5*